తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
25 జనవరి 2025
పేజీలు : 08
Follow :

## బాలికల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి

- సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి.రజని





7లో..

## ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ



**చారకొండ, జనవరి 24, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆర్యవైశ్యులు ఐక్యమత్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ కోరారు. శుక్రవారం చారకొండ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో చారకొండ మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐక్యమత్యంతో కలిసి ముందుకు సాగితే ఏ సమస్య అయినా పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. మనలోనే చిన్నచిన్న మనస్పర్ధలను పక్కనపెట్టి సంఘం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి బచ్చు రామకృష్ణ కోరారు. చారకొండ అధ్యక్షుడు పానుగంటి అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంకు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, అదన ప్రధాన కార్యదర్శి శ్రీధర్, వంగూరు మండల శాఖ అధ్యక్షుడు సురేష్, వెల్దండ అధ్యక్షుడు ఆంజనేయులు, గంధే రవి పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

చారకొండ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా రాచమల్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కూన పాండు, కోశాధికారిగా అర్థం చంద్రయ్య లను ఎన్నుకున్నారు పట్టణ అధ్యక్షునిగా వాస పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా చిత్తనూరి రమేష్, కోశాధికారిగా రే చింతల అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు శ్యాంసుందర్, నరసింహ, తోటరాజు, దుగ్గి కుమారస్వామి, శివశంకర్, విడియాల శ్రీనివాస్, శివ కృష్ణయ్య, పోల రవి, జూలూరు సంతోష్, వీరమల్ల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణలో ప్రోటోకాల్ వివాదం



**తూప్రాన్, జనవరి 24, (జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్లో గాంధీ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా కాంగ్రెస్ డిఆర్ఎస్ గ్రామస్తులతో నెలకొంది తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేతో గాంధీ విగ్రహావిష్కరణకు శుక్రవారం ఏర్పాటు చేశారు శిలాఫలకంపై గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పేరు లేకపోవడంతో టిఆర్ఎస్ వర్గీయులు కౌన్సిలర్లు సత్య లింగం ప్రవీణ్ మరి కొందరితో కలిసి ప్రోటోకాల్ లేకుండా ఎలా ఏర్పాటు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ చేయవద్దంటూ గ్రామస్తులు కొందరు ఆందోళనకు దిగారు విషయం తెలుసుకున్న ఎస్సై శివానందం వెంటనే జోక్యం చేసుకునేప్పటికీ వివాదం సర్దు అనగా లేదు మామిళ్ళ కృష్ణ కాంగ్రెస్ నాయకులు రెండు మూడు రోజుల్లో కీళ్లపాల్ కంపెనీ పేరును చెక్కిస్తామని ఆమె ఇవ్వడంతో వివాదం

7లో..

## విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి



7లో..

## ప్రజాపాలన గ్రామ సభల్లో జనం సీరియస్

- అధికారులతో ప్రజలు వాగ్వాదం

**హత్నూర, జనవరి 24, (జనంసాక్షి):** ప్రజాపాలన పథకంలో భాగంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామ సభలు రసాభాసగా మారుతున్నాయి. నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందని ప్రజలు అధికారులపై తిరగబడుతున్నారు. మండలంలోని దౌల్తాబాద్,కొన్యాల గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో గందరగోళం నెలకొంది. లబ్దిదారుల జాబితా వివరాలను అధికారులు వెళ్ళడిస్తున్న క్రమంలో



ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. అనర్హులకు లబ్దీ చేకూరే విధంగా జాబితాను సిద్ధం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పకడ్బందీగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

◆ **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావుతో కలిసి స్టల పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదన కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

◆ **అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**





**వనపర్తి బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, వాటిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో వీపనగండ్ల విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలవగా, మదనాపురం, కొత్తకోట మండలాల బృందాలు తర్వాతి స్థానాలలో నిలిచాయి. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒకరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, తప్పనిసరిగా నియమాలను పాటించాలని కూడా తెలిపారు. బైక్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, షూస్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలలో హాజరై అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచిన వారిని అదనపు కలెక్టర్ అభినందించారు. గెలుపొందిన టీమ్ లకు త్వరలోనే బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్భాటపు ప్రచారాలే తప్ప పథకాల అమలు ఏది

◆ **పెబ్బేరు గ్రామసభలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి**



**పెబ్బేరు, జనవరి 24, (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాల అమలు, ఆచరణలో లేదని స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ విమర్శించారు .శుక్రవారం పెబ్బేరు పురపాలక పరిధిలోని 7,8 వార్డులలో జరిగిన గ్రామసభలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ కర్రెస్వామి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైంది అన్నారు.

**ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు**

గత బిఆర్ఎస్ పాలన 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని ఇప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారా అని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులన్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు గోపి బాబు, ఎల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి ముస్తాక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివ సాయి, జాంగిర్, సునీత, రాములు, వార్డు అధికారులు, బిజెపి జిల్లా నాయకులు రంగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

◆ **పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**సదాశివపేట, జనవరి 24, (జనంసాక్షి):** పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో టియుఎఫ్ఐడిసి 2 కోట్ల 85 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీర్ మాట్లాడుతూ టీఎఫ్ఐడిసి బాలన్స్ నిధులు రెండు కోట్ల 85 లక్షలతో చేపట్టబోయే పనులకు శుక్రవారం నాడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని స్థానిక బసవేశ్వర విగ్రహం నుండి ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు 30 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణ పనులను, గురు నగర్ కాలనీ ఎమ్మెల్యే చౌరస్తా నుండి ఎల్లమ్మ కుంట వరకు రూ. 48 లక్షల 50 వేల రూపాయల వ్యాయామంతో నిర్మిస్తున్న పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్‌లు చౌదరి ప్రకాష్, ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ఆకుల శివ, శ్రీనివాస్, సాతాని లలిత శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య, నాయకులు మోబిన్, వాదోని రాజు, సత్యం గౌడ్, కామిల్, జబ్బర్, అర్జున్ గౌడ్, బారాడి శివ పాల్గొన్నారు.



# చేర్యాల లక్ష్మయ్య జ్ఞాపకార్థం టై, బెల్టులు అందజేత

**నంగునూర్, జనవరి 24, (జనంసాక్షి):** నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకులో క్రీ. శే చేర్యాల లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు చేర్యాల రమాదేవి రాజు స్కూల్ పిల్లలకు టై, బెల్టులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుశాంత్ మాట్లాడుతూ పిల్లలకు టై, బెల్టు అందించడం అభినందనీయమని భవిష్యత్‌లో ఇట్లాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏల లతకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్, పాఠశాల సిబ్బంది విద్యాకమిటీ మాజీ చేర్మేన్ పుట్ట వెంకట్, యువకులు పుట్ట పర్శరాములు, రంగాధం భాను, చేర్యాల కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతరత్న కర్పూరి ఠాకూర్ 101వ జయంతి వేడుకలు



**ఖిల్లా ఘనపురం, 24 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం భారతరత్న బీహార్ మాజీ ముఖ్యమంత్రి నాయి బ్రాహ్మణ సామాజిక నాయకుడు కర్పూరి ఠాకూర్ 101 జయంతి వేడుకలు నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. నాయు బ్రాహ్మణ సంగం మండల గౌరవ అధ్యక్షులు బెన్నూరి ఆశన్న మాట్లాడుతూ, బీసీ సామాజిక వర్గంలో అత్యధికంగా వెనుకబాటు కులంలో పుట్టిన కర్పూరి ఠాకూర్ నాయి బ్రాహ్మణ కులస్తుడు కావడం గర్వించినదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, మునుగాల బాబు, విక్రమ్, బుచ్చిబాబు గౌడ్, శివశంకర్, నరసింహులు, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూర్, జనవరి 24, (జనంసాక్షి):** నంగునూరు మండల పరిదిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన కలకుంట్ల (వడ్డెర) చిన్న మల్లయ్య (70) అనారోగ్యానికి గురై శుక్రవారం తెల్లవారుజామున మరణించాడు విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డికి తెలుపగా వెంటనే విషయాన్ని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావుకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన హరీష్ రావు నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని సూచించడంతో చిన్న మల్లయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూసి రెడ్డి నరోత్తం రెడ్డి మాజీ మండల రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సత్యనారాయణ నాయకులు చిన్న కిష్టయ్య సతీష్ గౌడ్ శ్రీనివాస్ కొమరయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గెస్ట్ హిందీ, పీఈటి పోస్టులకు భర్తీకి దరఖాస్తులు

**గద్వాల నడిగడ్డ, జనవరి 24, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జమ్మిచెడు శివారులో ఆర్‌టిఓ ఆఫీస్ పక్కన ఉన్న యుఆర్ఎస్ పాఠశాలలో గెస్ట్ హిందీ, పీఈటి పోస్ట్‌లు ఉన్నాయని అర్హతలున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని యుఆర్ఎస్ పాఠశాల ప్రత్యేక అధికారి శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ టీచర్ ట్రైనింగ్, కులము, ఆధార్, అకౌంట్ బుక్ రెండు జిరాక్స్ చెట్లతోపాటు సేట్లతో పాటు కొన్ని మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో తమ పాఠశాలలోవచ్చి దరఖాస్తు చేసుకోవాలని శేషన్న తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరి

◆ దళిత సంఘాల నాయకులు మాసాయిపేట లక్ష్మణ్



**చిన్నశంకరంపేట, జనవరి 24, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని దళిత సంఘాల నాయకులు మాసాయిపేట లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, యువజన సంఘాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గణతంత్ర వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను మరవరాదని సూచించారు. కావున ప్రజా ప్రతినిధులు అధికారులు, వివిధ సంఘాల నాయకులు సహకరించాలని వారు కోరారు.

## బాలికలకు స్వేచ్ఛ జీవితం ఇవ్వాలి : మండల విద్యాధికారి నరసింహులు



**వీపనగండ్ల, జనవరి 24, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ అంగన్వాడి కేంద్రంలో 17వ జాతీయ బాలిక దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి నరసింహులు మాట్లాడుతూ.. బాలికలకు స్వేచ్ఛ జీవితం ఇవ్వాలని, ఆడపిల్లలను నియమ నిబంధనల పేరుతో చదువుకు దూరం చేయడం సబబు కాదని తెలిపారు. జాతీయ బాలికల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయురాలు సుగుణ బాయ్, మహేశ్వరి, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, సువర్ణ, నిరంజన్, వివిధ అంగన్వాడి కేంద్రాల ఆయాలు, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సంవిధాన్ గౌరవ్ అభియాన్



**జిన్నారం, జనవరి 24, (జనంసాక్షి):** గుమ్మడిదల మండల కేంద్రంలో దళితవాడలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు గుమ్మడిదల మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు కావలి ఐలయ్య ఆధ్వర్యంలో "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమాన్ని శుక్రవారం మూడవ రోజు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు ముత్యాలు గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి బుచ్చగారి రాంరెడ్డి, ఓబిసి జిల్లా కార్యదర్శి చిన్నంశెట్టి ఉదయ్ కుమార్, భూత్ అధ్యక్షులు సంజీవ, తుజిల్ పురం రాజు, అన్నారం తాళ్ల నరసింహ, సోముల సత్యనారాయణ, రామ్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## పదవి భయంతోనే డిండికి నీళ్ళు

◆ సామాజిక కార్యకర్త గవినోల్ల శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** ముఖ్యమంత్రి పదవి ఎక్కడ ఉడుతుందో అన్న భయంతోనే డిండికి అర టీంఎంసి నీటిని ఇవ్వాలని నిర్ణయించారని సామాజిక కార్యకర్త గవినొల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో విమర్శించారు. డిండికి నీళ్ళు ఇవ్వడమంటే పాలమూరుకు అన్యాయం చేయడమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు అన్యాయం చేయొద్దనీ విజ్ఞప్తి చేశారు. పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్ట్‌కు కేటాయించిన రెండు టీఎంసీల నుండి డిండి ప్రాజెక్ట్‌కీ అర టీఎంసీ నీటిని కేటాయించడం అంటే పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్ట్‌ని బొంద పెట్టడమే అవుతుందన్నారు.పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లోని నియోజకవర్గలకు సాగు నీరు, తాగు నీరు అందించే ఉద్యేశంతో పది లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్ట్ ఉద్యేశం ఈ నిర్ణయంతో నేర వేరదనీ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా నుండి ముఖ్యమంత్రి చేసిన ప్రజల ఋణం తీర్చుకుంటా అని చెప్పిన ముఖ్యమంత్రి నల్గొండ నాయకులు ఎక్కడ ముఖ్య మంత్రి పదవి గుంజుకుంటారో అనే భయం తో సొంత జిల్లా ప్రజలకు అన్యాయం చేయడం తగదనీ అన్నారు. డిండి ప్రాజెక్ట్ కీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా కాకుండా వేరే అప్రోచ్ ఛానల్ ద్వారా నీటిని తీసుకొని పోవాలి అని అన్నారు. సొంత జిల్లా ప్రజలకు అన్యాయం చెయ్యొద్దు, అదేవిదంగా పోతిరెడ్డీ పాడు ద్వారా అక్ర మంగా నీళ్లు ఆంధ్ర ప్రదేశ్ తర లిస్తుందనీ, ఉన్న కొన్ని నీళ్లు కూడా పాలమూరు ప్రాజెక్ట్‌కు రాకుండా డిండికీ తరలిస్తే ఇక పాల మురు ప్రజలు మళ్ళీ వలస పోవాల్సిందేనన్నారు. వెంటనే ఈ నిర్ణయం వాపసు తీసుకోవాలనీ కోరారు.

## పాలెంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



**బిజినేపల్లి, జనవరి 24, (జనంసాక్షి):** టీబీ ముక్తభారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పాలెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద క్షయ వ్యాధి రోగులకు శుక్రవారం నాడు అవగాహన కల్పించడం జరిగింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ క్షయ వ్యాది భయంకరమైన వ్యాధి అని, దగ్గినప్పుడు ఇదిఒకరి నుండి ఒకరికి తుంపర్ల ద్వారాసోకుతుందని అన్నారు. టీబీ వ్యాధి శరీరంలో వెంట్రుకలు, గోర్లు తప్ప అన్ని భాగాలకు వస్తుందని, టిబి ఉన్న వ్యక్తులతో చేయి కలపడం వల్ల రాదని, అని అలాగే లింగ భేదము, అన్ని వయసుల వారికి, ధనిక బీద అని వ్యత్యాసం లేకుండా అందరికీ సోకుతుందని అన్నారు. కేవలం దగ్గు ఉన్నంత మాత్రాన అది టీబికాదనీ, టీబీ లక్షణాలు రక్తం పడడం, రాత్రిపూట జ్వరము విడిచి విడిచి రావడం, చాతిలో నొప్పి అలసట, ఆయాసము రాత్రిపూట చెమటలు పట్టడం బరువు, తగ్గడం అలాగే శారీరక ఆరోగ్యంలో మార్పులు ఉంటాయన్నారు. అనుమానిత రోగుల నుండి 20 మందికి తెమడ పరీక్షలకు శాంపుల్స్ సేకరించి జిల్లా కేంద్రంలోని ల్యాబ్ పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఆరోగ్య సిబ్బంది బాదం రాజేశ్వర్, శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్ కే.గోవర్ధన్, గజవర్ధనమ్మ, మల్లిక, ఆశా కార్యకర్తలు షమీం, జయమ్మ, విజయ లీల, పార్వతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడోత్సవ్ - 2025 పోస్టర్ విడుదల

◆ కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్



**కల్వకుర్తి, జనవరి 24, (జనంసాక్షి):** క్రీడోత్సవ్ 2025 ఐటిఐ కళాశాలలో పోస్టర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు విద్యార్థుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని క్రమశిక్షణ పోరాటపటిమ జట్టు స్ఫూర్తి సమరసత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఖేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ గెలుపోటములను పరిచయం చేసి వారి జీవిత లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కళాశాలలు, పాఠశాలలు నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, నగర సంయుక్త కార్యదర్శి మోహన్, చరణ్, సింహాద్రి, వీరా సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న హుండీ లెక్కింపు



**బిజినేపల్లి, జనవరి 24, (జనంసాక్షి):** మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నాటికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు నాగర్‌కర్నూల్ జిల్లా దేవాదాయ శాఖపర్యవేక్షకులు వేంకటేశ్వరి పర్యవేక్షణలో 2024 సెప్టెంబర్ 4 నుండి ఈ సంవత్సరం 24 జనవరి గురువారం వరకు భక్తులు మాజీ కమిటీ సభ్యులు స్వామివారి హుండీలు లెక్కించగా 2,95,970/- రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి సిహెచ్ రంగరావు తెలిపారు. అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల, స్వామి వారికి నివేదించిన తీర్థ ప్రసాదాల వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కురవి రామానుజా చార్యులు, జయంత్, శుక్లా, అరవింద్, చక్రపాణి, మాజీ ధర్మకర్తలు కమిటీ సభ్యులు గాడి సురేందర్. సొప్పరీ బాలస్వామి, మాజీ ప్రాదేశిక సభ్యులు జగన్ మోహన్. విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ రెడ్డి, సిబ్బంది బాబయ్య, శివకుమార్ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వేయి గొంతుకలతో లక్ష డప్పులు మోగిస్తాం

**పెబ్బేరు, జనవరి 24, (జనంసాక్షి):** వెయ్యి గొంతుకలతో లక్ష డప్పులు మోగించి ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రథయాత్ర సారథి డప్పు స్వామి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలానికి చేరుకున్న రథయాత్రకు దండోరా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర రంగాపూర్, పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు, కంచిరావుపల్లి మీదుగా సాగింది. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని కర్రెమ్మ గుడి దగ్గర కళాబృందం డప్పులతో మారుమోగింది. ఈ సందర్భంగా డప్పు స్వామి మాట్లాడుతూ, 58 మాదిగ ఉప కులాల ప్రయోజనం కోసం వర్గీకరణ సాధించేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పోరాట కృషి ఫలించే గడియలు దగ్గరపడ్డాయని అన్నారు. సుప్రీంకోర్టు



సైతం వర్గీకరణ అమలు చేయాలని ఆదేశించిందని ఆయన గుర్తు చేశారు. అన్ని జిల్లాలలో రథయాత్రలు కొనసాగుతున్నాయని ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పుల మోత మోగించి సత్తా చాటుతామన్నారు. మాదిగలను చైతన్యం చేసేందుకు చేపట్టిన రథయాత్రకు ప్రజలు బ్రమరతం పడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ దళిత నాయకులు పెద్దింటి వెంకటేష్, గాడిముడి మన్యం, మొగులన్న, మధు, తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లును పకడ్బందీగా చేపట్టాలి

◆ సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. మైదానంలో స్టేజీ, ప్రక్కన విఐపి, మీడియా, ఇతర ప్రజాప్రతినిధులు సిట్టింగ్ అరేంజ్మెంట్ గూర్చి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం, పరేడ్ పరిశీలన, ప్రోటోకాల్, కల్చరల్ ప్రోగ్రామ్స్, తదితర అంశాల గురించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. మైదానంలో అందరికి డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు పారిశుద్ధ్య ఏర్పాట్ల సైతం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కూమార్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, ఎసిపి మదు, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, డీపీఆర్ఓ రవికుమార్, ఐపిఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపాల్, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, పోలీస్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ నుంచి పండరీపూర్‌కు దిండి యాత్ర

◆ శ్రీ శ్రీ శ్రీ కరణ్ గజేంద్ర భారత్ మహారాజ్



**నారాయణఖేడ్, జనవరి 24, (జనంసాక్షి):** నారాయణఖేడ్ పట్టణంలోని అంతర్గమ పీఠాధిపతి హరి భక్త పారాయణ్ శ్రీ శ్రీ శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ రామ్ మందిర్ నుంచి పండరీపూర్ కు మహా పాదయాత్ర గురువర్యులు శ్రీ కరణ్ మహారాజ్ శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమం గజేంద్ర భారతి మహారాజ్ ఆశీర్వాదాలతో ప్రతి సంవత్సరం అంగ రంగ వైభవంగా దిండి యాత్ర కొనసాగుతుంది. అదేవిధంగా ఈ దిండి యాత్ర ఏకాంబ తేదీ 27 నాడు చేరుకొని అక్కడి నుండి 103వ పండరీపూర్ దిండి యాత్ర కొనసాగుతుందని ఈ యాత్ర 13 రోజులు కొనసాగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ దిండి కార్యక్రమంలో రోజు వారిగా ప్రవచనాలు కీర్తనలతో భక్తి కార్యక్రమాలతో అల్పాహారం రోజు నిత్య అన్నదాన కార్యక్రమాలు చేస్తూ ఈ కార్యక్రమంలో పండరి పూర్ సాంప్రదాయ ప్రకారం భజన మండలి ఆధ్వర్యంలో బజన సంప్రదాయంతో పండరిపూర్ మహాయాత్ర ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో అవధూత్ మహారాజ్ జ్ఞానేశ్వర్ మహారాజ్ అప్పారావు షెట్కార్, గుర్రపు మచ్చేందర్, వార్కారి సాంప్రదాయ భక్తులు గజేంద్ర భారతి ట్రస్ట్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## బడిలో చేరండి భవిష్యత్తును మార్చుకోండి

◆ ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయులు బృందం



**వీపనగండ్ల, జనవరి 24, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో బడి బయట పిల్లల ఇంటింటి సర్వే నిర్వహించిన సిఆర్‌పి నాగరాజు, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, నిరంజన్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పాఠశాలకు రాకుండా మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు, తల్లితండ్రులకు విద్యార్థులను పాఠశాలకు పంపాలని బడిలో చేర్పించి వారి భవిష్యత్తును మార్చాలని అన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ భవిష్యత్తులో విద్యార్థులు ఉపాధి పొందడానికి చదువు ఒక్కటే మార్గమని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం పెచ్చులూడి చిన్నారులకు గాయాలు

◆ ఐదు మంది చిన్నారులకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
◆ చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 24, (జనంసాక్షి):** నారాయణఖేడ్ మండలంలోని వెంకటాపూర్ అంగన్వాడి కేంద్రంలో 15 మంది విద్యార్థులు చదువుతున్నారు. శుక్రవారం అందులో ఐదు మంది విద్యార్థులపై స్లాబ్ పెచ్చులూడి విద్యార్థులకు గాయాలు కావడంతో చికిత్స కోసం108 సాయంతో చేయడంతో నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన చిన్నారులు వనిత, అభిలాష్, అంకిత, హారికపై ఒక్కసారిగ చిన్నారులపై పెచ్చులు ఉండడంతో గాయాలైన చిన్నారులకు స్థానికులు నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు గత ప్రభుత్వం నిర్లక్షం వలన అంగన్వాడీ భవనాన్ని పట్టించుకోలేదని అంగన్వాడీ కేంద్ర భవనంపై కప్పు పెచ్చులూడి 5 మంది చిన్నారులకు గాయాలు కావడం గత ప్రభుత్వం నిర్లక్ష్యం అన్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చిన్నారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

◆ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు




**సదాశివపేట, జనవరి 24, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో పాలొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు.వార్డులో రేషన్ కార్డు, ఇండ్లు లేని లబ్ధిదారులు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, టిపిఓ భాస్కర్, మున్సిపల్ మేనేజర్ ఉమేందర్, నాయకులు, పాల్గొన్నారు.

## బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి

◆ మత్స్యకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అలోజి



**బిజినేపల్లి, జనవరి 24, (జనంసాక్షి):** ఫిబ్రవరి 2వ తేదీన ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ వరంగల్లో జరగబోయే బీసీల రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్యకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అలోజి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో బీసీలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని అదేవిధంగా బీసీలు సంఘటితంగా ఐక్యతను చాటే విధంగా భారీ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇది పార్టీల సభ కాదు పార్టీలకతీతంగ బీసీల రాజ్యాధికారం కోసం జరుగుతున్నటువంటి సభ 70 ఏళ్ల స్వాతంత్ర భారత్లో ఓట్లు వేసే యంత్రాలుగా బీసీలు మిగిలారే తప్ప రిజర్వేషన్లను అడుకటున్నారన్నారు. భారతదేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలు ఐక్యమైతే రాజ్యాధికారం సునాయాసంగా వశం అవుతుందన్నారు. ఇలాంటి సభల ద్వారా బీసీలు చైతన్యమై రాజ్యాధికారం దిశగా పయనించవలసిందిగా ఆయన కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

◆ ఎంపీడీవో లక్ష్మప్ప
◆ లిస్టులో పేరు రాని వారందరూ దరఖాస్తు చేసుకోవాలి




**నంగునూరు, జనవరి 24, (జనంసాక్షి):** నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో శుక్రవారం రోజు ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ ఇందిరమ్మ భరోసా రేషన్ కార్డులకు సంబంధించినటువంటి లబ్ధిదారుల లిస్టులను గ్రామసభలో చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప మాట్లాడుతూ లిస్టులో పేరు రానివారు అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దరఖాస్తు చేసుకోవాలని తప్పకుండా ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎస్సి సెల్ నాయకులు ముత్యాల యాదగిరి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుడు వెంకటేష, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు రాజు, శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24, (జనంసాక్షి):** నారాయణపేట పట్టణంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 25న నారాయణపేట హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వ హిస్తున్నట్లు కమిటీ సభ్యులు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాతా మానికేశ్వరి ఆలయ స్వామీజీ శివయ్య స్వామి ముఖ్య అతిథిగా పాల్గొంటా రని తెలిపారు. కులాలకు అతీతంగా గడపలోనే కులం గడపడాటితే అందరం హిందువులమని పాల్గొనాలని కోరారు.

## ఈ నెల 27వ తేదీన తైబజార్ వేలం పాట



**బిజినేపల్లి, జనవరి 24, (జనంసాక్షి):** బిజినేపల్లి మండల కేంద్రంలో జరుగు శ్రీశ్రీశ్రీ ఆనంద్ గిరి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా 2025-26 సంవత్సరమునకు గాను గ్రామంలో జరుగు పశువుల సంత, పురోక్తు తైబజార్ వేలంపాటను గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర తేదీ 27/01/2025 సోమవారం నాడు మొదటి వేలం పాట, తేదీ 28/01/2025 మంగళవారం నాడు రెండవ వేలం పాట, తేదీ 29/01/2025 బుధవారం నాడు మూడో వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేలంపాటలో పాల్గొనాలనుకున్నవారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరని కోరారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

◆ ఆర్టీసి డ్రైవర్లను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, జనవరి 24, (జనంసాక్షి):** ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం అందరికీ సురక్షితమని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఆర్టీసి డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్ స్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లను, ఉద్యోగులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్టీసీ డ్రైవర్లు, కార్మికులు ప్రయాణికులతో కలసి స్థానిక బస్ స్టాండ్‌లో టీ తాగుతూ ఆర్టీసీ కార్మికులు, డ్రైవర్లతో మాట్లాడారు. మమ్మల్ని గుర్తించి ఆర్టీసీ దినోత్సవ సందర్భంగా సన్మానించి నందుకుగాను ఎమ్మెల్యేకి డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ సింగ్, గొల్లపల్లి నారాయణ, నాగేశ్వర్ రావు, వాకిటి భాస్కర్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు కోసమే గ్రామ సభలు

◆ ఏఎంసి. చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు చేసేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నది నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట మండలం జలాల్‌పూర్‌లో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో అనుమానాలు వద్దని అర్హత ఉన్న ప్రతి పేదవారికి అందుతాయని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన ఇల్లు, ఇచ్చిన రేషన్ కార్డు తప్ప ఒక్కటంటే ఒక్కటి కూడా ఇవ్వని టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టిన బుద్ధి రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఇండ్లలో చోట బడా లీడర్లో ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎన్నుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులను అన్యాయం చేయకుండా, ఇంటింటి సర్వే ద్వారా లబ్ధిదా రులను గుర్తించి, అది కూడా నిరంతర ప్రక్రియగా చేపట్టడం జరుగుతుందన్నారు. డిప్యూటీ తహశీల్దార్, పంచాయితీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**మఖ్తల్, జనవరి 24, (జనంసాక్షి):** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో షెల్టర్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ దత్తాత్రేయ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం-2009 (ఆర్‌టిఇ-2009) అనేది 2009 ఆగస్టు 4న రూపొందించబడిన భారత పార్లమెంటు చట్టం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ లో ఉంది. భారత దేశంలోని 6 నుండి 14 సంవత్సరాలు గల పిల్లకు ఉచిత నిర్బంధ విద్యను అందించడమే ఈ చట్టం ఉద్దేశ్యం. బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, ఆడ శిశువు హత్యను ఆపే చట్టం పి.యన్.డి.టి.చట్టం. ముఖ్యంగా ఉచిత న్యాయ సహాయము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సూర్య ప్రకాష్, సురేందర్, సీనియర్ ఉపాధ్యాయులు ప్రసన్న, రేణుక, సుభాషిణి, పరంజ్యోతి, సుధీర్, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య పాల్గొన్నారు.

## రవాణా విద్య భద్రత అంశంలో ప్రతిభ కనబరిచిన కల్వరాల విద్యార్థులు



**వీపనగండ్ల, జనవరి 24, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రవాణా విద్యా భద్రత అంశం పైన నిర్వహించిన పోటీలో కల్వరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అభినవ్, సాయి కృష్ణ, కార్తీక్ రెడ్డి, మోహన్, లోకేష్ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది, యుగంధర్, శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ చారి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, బక్కన్న, జితేందర్ గౌడ్, నిరంజన్, బలరాముడు అభినందనలు తెలిపారు.

# మత్తుకు దూరంగా ఉండాలి

◆ డీఎస్పీ నల్లపు లింగయ్య




**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** యువకులు మత్తుకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య అన్నారు. శుక్రవారం ఏబివిపి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిడోత్సవ్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు స్వామి వివేకానంద, సరస్వతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలమాలలు వేసి పూజా కార్యక్రమం డిఎస్పీ లింగయ్య, డాక్టర్ రాజేశ్వరెడ్డి, అని విభాగ్ ప్రముక్ రామచందర్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ. లింగయ్య మాట్లాడుతు ప్రస్తుతం నేటి సమాజంలో విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఓడినవారు కృంగిపోరాదని మరింత పట్టుదలతో ప్రయత్నించి గెలుపొందాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో బాగా రాణించి జాతీయస్థాయిలో ఆడాలని డీఎస్పీ ఆకాంక్షించారు. నేటి సమాజంలోని విద్యార్థులు, మొబైల్ గేమ్స్‌కు అడిక్ట్, డ్రగ్స్, మత్తుప దార్తలు బారినపడకుండా వారిని సరైన మార్గంలో ముందుకు సాగేలా గ్రౌండ్ గేమ్స్ కు ఆడటం వలన వారికి అన్ని విధములుగా దృఢంగా ఉంటారనే నేపథ్యంలో క్రీడలు నిర్వహిస్తున్నమాన్నారు. అందరూ సమిష్టిగా బాధ్యత తీసుకుని భారతదేశాన్ని ప్రపంచానికి తలమానికంగా నిలబెట్టేల కృషి చేయాలని అన్నారు. అనంతరం ఖేలో భారత్ క్రీడోత్సవం 2025 సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి డిఎస్పీ. లింగయ్య, డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సిఐ, శివశంకర్ ,ఎస్సై వెంకటేశ్వర్లు బహుమతులు అందచేశారు. క్రీడల నిర్వహణ చేసిన పి.ఈ, టిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్, సభ్యులు ఇంతియాజ్, చరణ్, వెంకటేష్, సతీశ్, ఓంకార, రేణుకా, విద్యార్థులు పాఠశాలల పిఈటి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

◆ ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు



**మఖ్తల్, జనవరి 24, (జనంసాక్షి):** ఉట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై కృష్ణంరాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా యస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేలా చూడాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు కాబట్టి ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రినివల్ చేసుకోవాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. పోలీస్ జరిమానాలు అనేవి వాహనదారులకు ఒక హెచ్చరిక లాంటిదని కాబట్టి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఎయాంవిఐ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు లాస్ట్ డేట్ లేదు

- పార్టీలకు అతీతంగా పని చేసుకుందాం పట్టణాన్ని అభివృద్ధి పరచుకుందాం
- వనపర్తి మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** పార్టీలకతీతంగా వనపర్తి పట్టణంలోని అందరం పనిచేసి పట్టణాన్ని త్వరితగతిన పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ సమావేశం అంటే స్నేహపూర్వక వాతావరణ లో అభివృద్ధి అంశాలపైనే చర్చించాలని పార్టీలకతీతంగా పరస్పర సహకారాలతో వ్యవహరిస్తేనే పట్టణంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా వార్డుల పరంగా కౌన్సిలర్లు పేర్కొన్న సమస్యలను విన్నారు. పార్టీలపరమైన భేదాభిప్రాయాలు లేకుండా 33 వార్డులలో ఒకే రకమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ సహకరించాలని సూచించారు. వనపర్తి పట్టణంలో టాక్స్‌లకు సంబంధించి వివరాలు సేకరించి నిబంధనల ప్రకారం వ్యవహరించాలన్నారు. పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న, పలు దశల్లో పురోగతిలో ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని అందుకు తాను అన్ని వేళల సహకారం ఉంటదని చెప్పారు. పదవి కాలం పూర్తయ్య సందర్భంగా ఎమ్మెల్యే పటణంలోని కౌన్సిలర్లు అందర్నీ పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కమిషనర్ పూర్ణచందర్, 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మఖ్తల్, జనవరి 24, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిఎన్. వెంకటేష్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.దీప ఆధ్వర్యంలో మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి బాలబాలికల జూనియర్స్ టెన్నికాయిట్ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో మక్తల్ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు గౌతం, విశాల్ పాల్గొని టెన్నికాయిట్ క్రీడలలో క్రీడా మెలకువలను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హెన్రీ, పిఈటి స్వప్న సంతోషాన్ని వ్యక్తపరచారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు ఎంపికైన బాలురు ఈనెల 26న హైదరాబాద్ అంబర్‌పేట ప్లే గ్రౌండ్‌లో జరుగు రాష్ట్ర స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలురను అందుకు కృషిచేసిన పిఈటి స్వప్నను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దీప, డివైఎస్ఓ వెంకటేష్, జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ హెన్రీ, ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, శివప్రసాద్, కాళేశ్వర్, మారుతి, శ్రీనివాసులు, అభినందించారు.



# తప్పుడు డేటాతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

◆ తెలంగాణ ఉద్యమనాయకుడు రామలింగం



**మఖ్తల్, జనవరి 24, (జనంసాక్షి):** తప్పుడు డేటాతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని తెలంగాణ ఉద్యమనాయకుడు రామలింగం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాకముందు అనేకమైన హామీలు ఇచ్చి ఇప్పుడు పేద ప్రజలను జిరాక్స్‌ల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా తప్పుడు సమాచారం సేకరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు మక్తల్ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో చాలామందికి ఇందిరమ్మ ఇళ్లలో సర్వే చేసి ఫోటోలు తీసుకొని రేషన్ కార్డుల వివరాలు తెలుసుకొని గతంలో ఈ వివరాలపై అనేకమైన పలుమార్లు లబ్ధిదారులు అప్లై చేసిన మళ్లీ ప్రజాపాలనలో ఎవరి పేరు అయితే లేకుంటుందో మళ్లీ అప్లై చేయాలని చెప్పడం చాలా విడ్డూరమని అన్నారు. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలలైనా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా పేద ప్రజలకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వయాన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు తన నోటితోనే అనేక సభల్లో రైతు భరోసా 15000 ఎకరాకు ఇస్తానని చెప్పి ఇప్పుడు ఎకరాకు 6000 రూపాయలు ఇస్తానని చెప్పడం దుర్మార్గమని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు పేద ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీస్తూనే ఉంటారని అన్నారు.

# ముగిసిన ప్రజాపాలన గ్రామ సభలు



**ఉర్కొండ, జనవరి 24, (జనంసాక్షి):** మండల పరిధిలోని జకినాలపల్లి, నర్సంపల్లి, జగబోయినపల్లి, బాల్యలోక్య తాండా, రేవల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలుకు గాను గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తింపు సాధ్యమవుతుందని, గ్రామస్తుల సహకారం చాలా అవసరం అని గ్రామసభల్లో తెలియజేయడం జరిగింది. మండల పరిధిలోని అన్ని గ్రామసభల్లో శ్రీ సంతోష్ రావ్, మండల ప్రత్యేక అధికారి, రాంకోటి (తహసీల్దార్), దీప్తి (వ్యవసాయాధికారి) శీనయ్య, (డిప్యూటీ తహసీల్దార్), రోహిత్, మహేందర్, నాగమణి, అసిస్టెంట్ ఇంజినీర్లు లక్ష్మణ్ నాయక్, ఎంపీఓ, నర్సింహా, ఏపీవో, రేణమ్మ, భారతమ్మ, టి.ఏ.లు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్స్, మహిళా సంఘాల బుక్ కీపర్స్ ఇతర మండల, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొని గ్రామసభలను ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించినందుకు ప్రతి ఒక్కరికీ ఎంపీడీఓ ధన్యవాదాలు తెలియజేశారు.

# సభాస్థలి యుద్ధ ఉద్రిక్తత, వెనుక తిరిగి వెళ్ళిన కార్యకర్తలు



**గద్వాల నడిగడ్డ, జనవరి 24, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అమృత్ 2.0 పథకం ప్రారంభం కార్యక్రమంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన సరిత ను స్టేజి పైకి పిలవకపోవడంతో సభ స్థలి వద్ద ఉద్రికత, అక్కడి నుండి సరితతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ పరిణామం దేనికి దారి తీస్తాదో అని రెండు వర్గాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వేచి చూడాలి ఏమి జరుగుతుందని కార్యకర్తలు అనుకుంటున్నారు.

# ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 24, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై శుక్రవారం గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మల్దకల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఫ్రీ బస్సు, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ కరెంటు, రుణ మాఫీ వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీతారామ రెడ్డి, సత్యరెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మండల నాయకులు తూంకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటన్న, యాకోబు, నరేందర్, మధు, ఆంజనేయులు, రాధాకృష్ణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ సెక్రటరీ ప్రవీణ్, పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని గౌరవిస్తూ సంవిధాన్ గౌరవ అభియాన్



**మల్దకల్, జనవరి 24, (జనంసాక్షి):** కేంద్రప్రభుత్వం పిలుపుతో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధా రెడ్డి ఆదేశాలతో శుక్రవారం మల్దకల్ మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యకర్తలు కస్తూర్బా బాలికల హాస్టల్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికీ జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, భారత రాజ్యాంగ విలువలు, బాబాసాహెబ్ అంబేద్కర్, సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నూతన బిజెపి అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డప్ప, మల్దకల్ మాజీ సర్పంచ్ దామ నాగరాజు, గొకారి, ఈరన్న గౌడ్, మల్లికార్జున్ గౌడ్, ప్రకాష్ గౌడ్, నర్సింహులు, విజయ్ గౌడ్, భారతీయ జనతా యువమోర్చ నాయకులునాగర్ దొడ్డి తిరుమల్, మళ్ళీ గౌడ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలి : తహసిల్దార్ వరలక్ష్మి, ఎస్సై కే.రాణి



**వీపనగండ్ల, జనవరి 24, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ వరలక్ష్మి మరియు స్థానిక ఎస్సై కె.రాణి అక్షర విజేత దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రికలు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలని, సమాజ అభివృద్ధిలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, కార్యాలయ సిబ్బంది, ఏఎస్ఐ చంద్రారెడ్డి, కానిస్టేబుల్ అశోక్, సురేష్, జగదీష్ గౌడ్, పోలీస్ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన అట్టర్ ప్లాప్



**బాలానగర్, జనవరి 24, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం చేపట్టిన దామోస్ పర్యటన అట్టర్ ప్లాప్ అయిందని కేవలం ముఖ్యమంత్రి గురువైన చంద్రబాబును కలవడానికి దావోస్ పర్యటన చుట్టినట్లు అయిందని బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమేష్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఆరోగ్యారెంటులను అమలు చేయకుండానే గ్రామసభల పేరుతో ప్రజలను మరోసారి మోసగిస్తున్నారని మండిపడ్డారు. రైతుబంధు అమలు చేయకుండా రైతుల ఉసురు తీస్తున్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని నడిపే ఉద్దేశం సీఎంకు లేదేమోనని తమ కనిపిస్తుందని పేర్కొన్నారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారుకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

◆ సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ



**చారకొండ, జనవరి 24, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షాను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు. సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, వంగూరు సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు, తన్నీరు మల్లయ్య, సిపిఐ చారకొండ మండల నాయకులు జెల్ల కృష్ణయ్య, మద్ది నారాయణ రెడ్డి, జెల్ల బాలయ్య, మొగిళ్ల శ్రీను ఏసారపు అశోక్ గౌడ్, బి. శంకరయ్య, జూలూరి కృష్ణయ్య, పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు మత్స్యకారుడు మృతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** వనపర్తి పట్టణం 6వ వార్డుకు చెందిన మత్స్యకారుడు వెంకటేష్ శుక్రవారం సమీపంలోని కుంటలోకి చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా ఆసుపత్రి మార్చురీలో గల మృతుడు వెంకటేష్ మృతదేహం వద్ద నివాళులర్పించారు.బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా యువకుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పరంగా అందాల్సిన సహకరణ అందిస్తానని వారికి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# విగ్రహావిష్కరణలో ప్రొటోకాల్ వివాదం



సద్దుమణిగింది విగ్రహావిష్కరణలో కొన్ని కులాల పేర్లు కొందరి పేర్లు రాయడంతో ఆక్షేపణ చేశారు. మాజీ ముఖ్యమంత్రి పేరు ఎందుకు రాయడం లేదని కెసిఆర్ ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే అంటూ ఆందోళనకు దిగారు. ప్రొటోకాల్ వివాదం పై కొద్దిసేపు గొడవ జరిగింది ఎస్సై, కాంగ్రెస్ నాయకుల హానితో మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. జిల్లాపలకంపై ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పేరు పెట్టండిచో తాము ఎంతకైనా తెగిస్తామని టిఆర్ఎస్ నాయకులు కరాకండిగా చెప్పారు.

# విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24, (జనంసాక్షి):** విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు, ఇద్దరు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. శిక్షణ పొందిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయా మండలాలలో ప్రతి పాఠశాల నుండి ఇద్దరు ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారు ఆయా పాఠశాలలో విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణలో పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబంధించి 16 మాడ్యూల్స్ పై నిర్వహించినట్లు తెలిపారు. విద్యాశాఖ తరపున నలుగురు మాస్టర్ ట్రైనర్ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలు పెద్ద జోక్

- గ్రామ సభలు ఎన్నికల స్టంట్
- బిజెపి మండల అధ్యక్షురాలు జ్యోతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న ప్రజా పాలన నిర్వహిస్తున్న గ్రామ సభలు ఒక పెద్ద జోక్ అని నారాయణపేట మండల బిజెపి అధ్యక్షురాలు జ్యోతి సాయిబన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇది స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ అని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మబ్బి పెట్టడానికే గ్రామ సభలు నిర్వహిస్తుందని విమర్శించారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వం అరకొర ప్రతిపాదనలు పంపి గ్రామ సభలు తుతూ మంత్రంగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వం గ్రామ సభలో కమిటీలను బహిర్గతం చేయాలన్నారు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కేవలం5 కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీక చేయడం సరికాదన్నారు గతంలో ఎంతో కష్టపడి జిరాక్స్5 సెంటర్ల దగ్గరపడిగాపులుగాసి దరఖాస్తు చేసుకున్న ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయినీ ప్రశ్నించారు. ఎక్కడ చూసిన గ్రామ సభలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేస్తున్నరా న్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా అన్ని పతకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్ని సభలు పెట్టినా ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.

# బాలికల అభివృద్ధితోనే దేశ పురోభివృది



**వనపర్తి క్రైమ్, జనవరి 24, (జనంసాక్షి):** సమాజంలో బాలికల సమగ్ర అభివృద్ధి తోనే దేశ పురోభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి రజని అన్నారు శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలురతోపాటు బాలికలను సమానంగా చూస్తూ అవకాశాలు కల్పిస్తే బాలికలు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని వివరించారు బాలికలు అన్ని రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చేయూత నివ్వాలని సూచించారు. బాలికలకు అవసరమయ్యే వసతులను వనరులను కల్పిస్తే అవకాశాలను అందిపుచ్చుకొని సమాజ శ్రేయస్సులో భాగస్వాములు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు బాలికల కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను తీసుకొస్తున్నాయని సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుపరుస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా నందిని అనే విద్యార్థి చికాగోలో వివేకానందుడు ఇచ్చిన ప్రసంగాన్ని భరతమాతగా ఏకపాత్రాభినయం చేసి ఆకట్టుకున్నారు. కళాకారుడు రాజశేఖర్ అమ్మ బాలికలు మహిళలపై పాడిన పాటలు అమితంగా ఆకట్టుకున్నాయి గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకలకు ఆమె బహుమతుల అందజేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆమె క్రీడా పోటీలను ప్రారంభించారు. భవిత కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సదస్సులో సఖి లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు మహిళా సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రాలు వేదికలుగా నిలిచాయని సఖి కేంద్రం మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో మండల విద్యాధికారి భాస్కరరావు ప్రధానోపాధ్యాయులు కళావతమ్మ, కరుణాకర్, పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్ రాజేంద్ర కుమార్, కలంపాష భవిత, నిర్వాకురాలు స్వప్న, ఉపాధ్యాయులు లోక్ అదాల, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

- మండల విద్యాధికారి మద్దిలేటి




**వనపర్తి టౌన్, జనవరి 24, (జనంసాక్షి):** విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని మండల విద్యాధికారి మద్దిలేటి సూచించారు. శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పోటీల ద్వారా విద్యార్థుల అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వనపర్తి, షాద్నగర్ నారాయణ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మద్దిలేటి మాట్లాడుతూ, గమనించడం, మాట్లాడటం, చదవడం, రాయడం (ఎల్ఎస్ఆర్డబ్ల్యూ) వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమని చెప్పారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. నారాయణ సంస్థల డీజీఎం వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా స్వీయ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని, భవిష్యత్తులో మరింత పురోగతి సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో నారాయణ సంస్థల మహబూబ్నగర్ ఏజీఎం, ఆర్ అండ్ డీ సభ్యులు, ఆర్ఎస్టిలు, ప్రిన్సిపాళ్లు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# దావోస్ టూర్ సక్సెస్

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి
- నిధుల వరద కురిపించి స్వరాష్ట్రానికి సీఎం రేవంత్ వచ్చారని ప్రశంసలు
- భారీ పెట్టుబడులను ఆకర్షించి, కీలకమైన ఒప్పందాలు



**బాలానగర్, జనవరి 24, (జనంసాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దాఓస్ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగు రోజుల దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని సీఎం రేవంత్‌తో తెలంగాణ రైసింగ్ బృందం శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకుందన్నారు. ఈ సందర్భంగా సీఎంకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కీలక నేతలు ఘన స్వాగతం పలికి స్వాగత్తినచ్చారని పేర్కొన్నారు. భారీ పెట్టుబడులను ఆకర్షించి, కీలకమైన ఒప్పందాలు చేసుకుని, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షించి రాష్ట్రానికి చేరుకున్నారన్నారు. తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని, వివిధ దిగ్గజ కంపెనీలతో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదర్చుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అనేక ప్రముఖ కంపెనీల అధినేతలు రాష్ట్రంలో పెట్టుబుడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 20 కంపెనీలు రాష్ట్రంలో ఆయా సంస్థలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నాయని, దిగ్గజ కంపెనీలతో 1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ కుదర్చుకొని తెలంగాణ కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందని అన్నారు.

# గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ చిత్రపటం, భారత రాజ్యాంగ ప్రతిమ పెట్టాలి



**చారకొండ, జనవరి 24, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జాతీయ జెండా ఆవిష్కరణల వద్ద భారత రాజ్యాంగ ప్రతిమ, రూపశిల్పి డాక్టర్ బీఅర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని, విద్యార్థులచే రాజ్యాంగ పీఠికను చదివించాలని మూడు డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగర్జున మహారాజ్, చారకొండ మండల అధ్యక్షుడు చారకొండ చంద్రశేఖర్ మహారాజు మాట్లాడుతూ భారతదేశ సమస్తాన్ని అధిశాసనరూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమే అని భారత గణతంత్ర దినోత్సవం – భారత రాజ్యాంగ అమలు దినం రిపబ్లిక్ డే రోజు జనవరి 26న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా.అంబేడ్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్ధనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు. మండల కమిటీ లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమంలో భాగంగా 300ల పోస్టు కార్డులు వేయటం జరిగింది. దీనిని త్వరగా అమలు నిర్ణయాన్ని జీవో ద్వారా తీసుకుంటారని అన్నారు.ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, కొండల్ మహేష్, యువకులు పాల్గొన్నారు.

# బాలికల చట్టాలపై అవగాహన కార్యక్రమం




**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట టౌన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు హవగాహన సదస్సును లీగల్ సర్వీసెస్ కార్యదర్శి విద్య నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి విద్య నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న భారతదేశం జాతీయ బాలికా దినోత్సవం జరుపుతోంది. మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తూ. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా విద్యార్థులో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం. కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. న్యాయ సేవ సంస్థల ద్వారా విద్యార్థుల హక్కులు, న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన పరిష్కారాన్ని పొందడంపై అవగాహన, ఉచిత న్యాయ సహాయం టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి విద్య నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పార లీగల్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతిపిత గాంధీ చేసిన సేవలు దేశ ప్రజలు మరువరు



**తూప్రాన్, జనవరి 24, (జనంసాక్షి):** దేశానికి స్వాతంత్రం పోరాటం చేసి సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన చేసిన సేవలు దేశ ప్రజలు మరువరని మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్‌లో గాంధీనగర్లో జెండా వద్ద మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని అన్నారు. దేశ ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి తోపాటు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామింద్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు కోడిప్యాక నారాయణ గుప్త, పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రాముని శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, కోడీప్యాక టక్కయ్య గుప్త, బొంది సిద్దిరాములు గౌడ్, కృష్ణారెడ్డి, సర్గల నర్సింలు, సాధ వెంకటరాములు, బోల్లు నాగులు, దామోదర్ రెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవురి శ్రీనివాస్ గుప్త, చందా నారాయణగుప్త, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్త, కోడిప్యాక లక్ష్మణ్ రావుగుప్త, దుర్గం నగేష్, బాబు, స్వామి, అజయ్, జింక మల్లేష్, మామింద్ల శ్రీనివాస్, నందాల శ్రీధర్, పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

◆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** ఈ నెల 26 న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశిం చారు. కలెక్టర్ కార్యాలయంలోనీ కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా శకటాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడానికి ఈరోజు వరకు జాబితా ఇవ్వాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. గ్రౌండ్‌లో పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం పిలినిచ్చారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో మహాసభలు జరుగుతున్నట్లుగా ఇప్పటికే అందరికీ తెలుసు. రాష్ట్ర మహాసభల బహిరంగ సభ 25 తేదీన బహిరంగ సభ ఉంటుందన్నారు ఈ బహిరంగ సభ మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభం అవుతుంది. బహిరంగ సభలో ఆల్ ఇండియా నాయకులు బృందాకారత గారు బివి రాఘవులు గారు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు చుక్కా రాములు రాష్ట్ర నాయకత్వం అందరూ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతారు అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలను మహాసభలో రూపొందిస్తారన్నారు 25వ తేదీన జరిగే బహిరంగ సభలో జిల్లా నుంచి కార్మికవర్గం ప్రజలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు కే.మల్లేశం బసవరాజు జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ పాల్గొన్నారు.

# వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**పాపన్నపేట, జనవరి 24, (జనంసాక్షి):** పుడమి సాక్షిగా ప్రకృతి ఒడిలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శుక్రవారం దుర్గమ్మను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. అర్చకులు పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్యాకింగ్ యంత్రం బహుకరణ



**పాపన్నపేట, జనవరి 24, (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. హైదరాబాద్ కూకట్ పల్లి కి చెందిన పోతేదార్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు సుష్మా, వీరభద్రయ్య, అయాన్ సాయి, శుక్రవారం వనదుర్గమ్మ దేవస్థానానికి పులిహోర ప్యాకింగ్ యంత్రం బహుకరిం చారు. వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శంకర్ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. సిబ్బంది సూర్య శ్రీనివాస్, సాయిబాబా ఉన్నారు.

# త్వరలోనే కాన్ చెరువు కాలువ పూర్తి



**వనపర్తి బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు సాగునీరు అందించే ఖాన్ చెరువు కాలువను త్వరలోనే పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. కాలువ ఏర్పాటుకు కావలసిన అటవీశాఖ అనుమతులు వచ్చాయని త్వరలోనే కాలువ పనులు పూర్తి చేస్తామన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందించాలనే ఆలోచనతో గ్రామ గ్రామాన ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి ప్రజల నుంచి నేరుగా దరఖాస్తుల స్వీకరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విన్నవించిన సమస్యలన్నింటినీ పరిష్కరించి పెద్దగూడెం తండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వాల్యా నాయక్, ధర్మ నాయక్, అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవం



**గద్వాల నడిగడ్డ, జనవరి 24, (జనంసాక్షి):** వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్‌లో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వడ్డేపల్లి అంగన్ వాడి సూపర్వైజర్ పుష్పవతి హాజరై బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి బాలిక ఉన్నత విద్య, పౌష్టికాహారం, బాలల హక్కులు, బాల్యవివహాల నిర్మూలన, జండర్ ఇక్వాలిటీ మొదలగు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వీరేశప్ప, అంగన్ వాడి సూపర్ వైసర్ పుష్పవతి, ఎంవి ఫౌండేషన్ మండల ఇంచార్జి హానిమిరెడ్డి, టీచర్లు, ఏఏపి చైర్మన్ సురేశమ్మ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# గ్రామానికి చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయి



**తూప్రాన్, జనవరి 24, (జనంసాక్షి):** గ్రామానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తెలిపారు పోతులబోగూడ గ్రామంలో వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రమాదాలు జరుగుతున్నాయని తనకు చెప్పడంతో 15 వేల రూపాయల వీధిలైట్లను అందించిన సందర్భంగా మాట్లాడారు రాత్రి సమయంలో ఇబ్బంది అవుతుందని చెప్పడంతో తన సొంత నిధులతో అక్షరాల 15 వేల రూపాయలుల వీధి దీపాలు ఈరోజు గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అనేక గ్రామాలలో పెద్దలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకురాగా బోర్ మోటార్లను ఫోర్ పైపులను ఇచ్చానని బీద కుటుంబంలో చనిపోయిన కుటుంబాలకు ధనవంతు ఆర్థిక సహాయం అందజేశానని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి తాను అండగా ఉంటానని ఎల్లప్పుడూ ప్రజల మనిషిగా ఉండాలని ఉద్దేశంతో తాను ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్, విశ్వనాథం, గ్రామస్తులు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిభిరం సక్సెస్



**శివ్వంపేట, జనవరి 24, (జనంసాక్షి):** ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సాయిసౌమ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జాతీయ క్షయ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. ఇందులో శివంపేట మండలానికి చెందిన 170 మందికి చాతి ఎక్సరే తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ పవన్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్లు, టీబీ జిల్లా నోడల్ టీం సభ్యులు మహేష్ కుమార్, రాజేశ్వర్, శ్రీకాంత్, రవి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కడవేర్గు పాఠశాలకు డా.పోలిరెడ్డి పుస్తకాల బహుకరణ



**చేర్యాల, జనవరి 24, (జనంసాక్షి):** కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి పూర్వ విద్యార్థి విశ్రాంత వైద్యులు డా. పోలిరెడ్డి–లక్మి దంపతులు ఐదువేల రూపాయల విలువగల పుస్తకాలను శుక్రవారం బహుకరించారు. విద్యార్థులు ఉత్తమపౌరులుగా ఎదగడానికి పుస్తకాలు ఏంతో ఉపకరిస్తాయని ప్రధానోపాధ్యాయులు పి.ఎన్.చంద్రశేఖర్ రావు అన్నారు. దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. తదనంతరం డా పోలిరెడ్డి దంపతులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణమూర్తి, రామకృష్ణ, లింగయ్య, కాంతికృష్ణ, మమత, అరుణ, సాజిదా, ప్రీతి, సిఆర్పి రవీందర్, దినేశ్, శేఖర్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు ముఖ్యమైనది

- మాక్ పోలింగ్‌లో విద్యార్థులు



**పాపన్నపేట, జనవరి 24, (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ పేర్కొన్నారు. జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ముందుగా శుక్రవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విశ్వనాథ్, రజిత, లక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటింగ్‌లో ఎలా పాల్గొనాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటరు పత్రాలతో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా 480 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు వెంకటేశం, నాగరాజు, అంజాగౌడ్, ప్రవీణ్ కుమార్, యాదయ్య, రియాజ్, అనిల్, నింగప్ప, కృష్ణ కాంత్, మోహన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, శ్రవణ్ రవికాంత్ జకేరా, పద్మ, కవిత, శోభ పాల్గొన్నారు.

## జేఏసీ మహాధర్నాను విజయవంతం చేయండి

- కరపత్రం ఆవిష్కరించిన అఖిల పక్ష నాయకులు



**చేర్యాల, జనవరి 24, (జనంసాక్షి):** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 30న జరిగే మహా ధర్నాకు తరలి రావాలని రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకులభరణం నర్సయ్య పంతులు పిలుపునిచ్చారు. శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఈడెన్ గార్డెన్‌లో అఖిల పక్ష నాయకులతో కలిసి మహా ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ అనేది ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షాన్ని అని, అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ అంశంపై కాలయాపన చేయకుండా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం డివిజన్ ను ప్రకటించాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న చేర్యాల అంబేద్కర్ సర్కిల్లో మహా ధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూస్త్యాల బాల నర్సయ్య, ఒగ్గురాజు, బూరుగు సురేష్, సుంకరి మల్లేశం గౌడ్, మెడిశెట్టి శ్రీధర్, ఉల్లంపల్లి కరుణాకర్, మంగోలు చంటి, ఆనంతుల మల్లేశం, ముస్త్యాల నాగేశ్వర్ రావు, నిమ్మ రాజీవ్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటరెడ్డి, రంజిత కృష్ణమూర్తి, మానస, సిద్ధిలింగం, మిట్టపల్లి నారాయణరెడ్డి, రాజేందర్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్



**హత్నూర, జనవరి 24, (జనంసాక్షి):** వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేల గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని బోర్పట్ల,పల్పనూర్ గ్రామాల్లో శుక్రవారం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకతపై ఆ వర్గాల ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సాగిన పోరాటానికి కదిలిన అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పచ్చజెండా ఊపిందని వారన్నారు. వర్గీకరణను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకంటే ముందు వరుసలో ఉంటుందని ఆర్భాటంగా చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి వెనుకడుగు వేస్తున్నారని వారు విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మొగులయ్య, దుర్గా దాస్, ఎల్లయ్య, రాజు, భాస్కర్, మాణిక్యం, మనోహర్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు




**జోగిపేట, జనవరి 24, (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు అందించి తీరుతామని అందోల్ జోగిపేట మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ రంగ సురేష్ గుప్తా అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వార్డులో అర్హులైన ప్రజలందరూ రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇళ్లకు ఇందిరమ్మ భరోసాకు రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి సెలక్షన్ చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా ఏమైనా పెండింగ్ పనులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు ఇందులో కాంగ్రెస్ నాయకులు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు

- కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని
- ఘనంగా అంతర్జాతీయ విద్యా దినోత్సవం



**చేర్యాల, జనవరి 24, (జనంసాక్షి):** నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అని కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ విద్యా దినోత్సవం, బాలికల దినోత్సవం సందర్భంగా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ వారు విద్యార్థులకు పంపించిన దుస్తులు, బాక్సులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి విద్య ఎంతో ప్రాముఖ్యమైనదని, దేశంలో ఎక్కడికి వెళ్లాలన్నా కనీస విద్య అవసరమన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఆయన తెలిపారు. ఇంచార్జి హెచ్.ఎం శ్యాం సుందర్ రెడ్డి, టీచర్లు ప్రణీత, విజయ, ఉమ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24, (జనంసాక్షి):** మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, మిషన్ శక్తి,జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంగారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సంగారెడ్డిలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల అందోల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి బాలిక లక్ష్యాన్ని ఏర్పరచుకొవలన్నారు. ఈరోజు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అందరూ జాతీయ మహిళా నేతల స్ఫూర్తి తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. దమహెూ డిఎంహెచ్ఓ డాక్టర్ గాయత్రి దేవి మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఆడపిల్ల కలలను కంటూ కలలు నెంవేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి ప్రిన్సిపల్ రజని, డిసిపిఓ రత్నం, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ పల్లవి, జిసిడిఓ శిరీష, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ యాదగిరి, డీసీపీవో స్టాఫ్ లింగం, పాల్గొన్నారు..

## గ్రామ సభలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే




**నారాయణఖేడ్, జనవరి 24, (జనంసాక్షి):** నాగల్ గిద్ద మండల పరిధిలోని కారస్ గుత్తి గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదలకు అర్హులైన వారికి ప్రతి ఒక్క పథకం అమలు చేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ ఏర్పడిన మొదటి సంవత్సరంలో 16 వేయిల కోట్ల మిగులు బడ్జెట్‌తో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అప్పజెప్పారు. కానీ ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 7 లక్షల కోట్ల కోట్ల అప్పుతో మన కాంగ్రెస్ ప్రభుత్వ అప్పజెప్పార అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివకృష్ణ, ఎంఎడీఓ మాజీ ఎంపీపీ శంకరయ్య స్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాణిక్ రావు, గుండే రావు పాటిల్,ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సచిన్ పటేల్ ,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, అశోక్ రెడ్డి పిఏసిఎస్ ఛైర్మెన్ నారాయణాఖేడ్ పండరి నాథ్ మాజీ ఎంపిటిసి, నారాయణ జాదవ్, విఠల్ రెడ్డి, సోపన్ రావు, అంబ్రెష్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన రక్తదాన శిబిరం

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** మెదక్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది.. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని హెల్ప్ ఆసుపత్రి లో నిర్వహించిన శిబిరంలో జిల్లాలోని మెడికల్ షాప్ యజమానులు పాల్గొని రక్తదానం చేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఏర్పడి 50 సంవత్సరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా ప్రభుత్వ రక్త నిధి కేంద్రం వారు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి, జిల్లా అధ్యక్షులు తోడుపునూరి రాజు, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సంగమేశ్వర్, మెదక్ మున్సిపాలిటీ 13 వ వార్డు కౌన్సిలర్ వి.సులోచన ప్రభు రెడ్డి,రాగం శ్రీనివాస్, కృష్ణ గౌడ్,నయీమ్, వీరమల్లి రమేష్, నేహా వెంకటేశం, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోగరి సుభాష్ చంద్రబోస్, కార్యవర్గ మద్దెల సత్యనారాయణతో పాటు రక్తనిధి కేంద్రం అశోక్, జలాలుద్దీన్‌లు పాల్గని మెదక్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు

- కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 24, (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 25 జనవరి, 2025 నేషనల్ ఓటర్స్ డే ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని, తమ ఓటు హక్కును ఉపయోగించి దేశాభివృద్ధికి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యం. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతంగా కొనసాగడంలో ఓటు హక్కు అమూల్యమైనదిగా నిలుస్తుంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించటంతో రంగు రంగుల ముగ్గుల పోటీలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. భారతదేశ ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సహోదరత్వం వంటి అంశాలను ప్రతిబింబించేలా ముగ్గులు వేస్తూ పాల్గొన్నారు.కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇద్దరు నేరస్తులకు 6 నెలల జైలు

**కోహెడ, జనవరి 24, (జనంసాక్షి):** మండలంలోని పర్వేద గ్రామంలో గల పెద్దమ్మతల్లి ఆలయంలో దొంగతనం చేసిన ఇద్దరికీ ఆరు నెలల కఠిన కారాగార శిక్షను హుస్నాబాద్ హుస్నాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ కృష్ణ తేజ తీర్పును ఇచ్చినట్లు కోహెడ ఎస్సై అభిలాష్ తెలిపారు. నేరస్తుల వివరాలు బోదాసు యాదగిరి తండ్రి రాములు, వయస్సు 35 సంవత్సరాలు, గ్రామం బస్వాపూర్, మండలం కోహెడ,ఆలెపు శేఖర్ తండ్రి బొందయ్య, వయస్సు 19 సంవత్సరాలు, గ్రామం దూల్మిట్ట, మండలం మద్దూర్ చెందిన వ్యక్తి అని ఎస్ఐ తెలిపారు.ఎస్ఐ అభిలాష్ కేసు వివరాల ప్రకారం తేది 08 మార్చి 2024 రోజున పొన్నం అంజయ్య గ్రామం పరివేద, గ్రామ పెద్దమ్మ గుడిలో గుర్తుతెలియని దొంగలు తాళం పగలగొట్టి బంగారు పుస్తెలు అలాగే వెండి వస్తువులు డబ్బులు దొంగలించుకునిపోయినారని ఫిర్యాదు వచ్చారని అన్నారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని కేసు పరిశోధనలో భాగంగా పై నేరస్తులు ఇద్దరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని ఎస్సై అన్నారు. హుస్నాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ కృష్ణ తేజ ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత ఇద్దరి నేరస్తులపై నేరం రుజువైనందున ఇద్దరికీ కలిసి 6 నెలల జైలు శిక్ష విధించడం జరిగిందని అన్నారని ఎస్సై తెలిపారు.నేరస్తులకు జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగరాజు, ఎస్ఐ అభిలాష్, కోర్ట్ కానిస్టేబుల్ సంజీవ్, కీలక పాత్ర వహించారని అన్నారు. నేరస్తునికి జైలు శిక్ష పడడానికి కీలక పాత్ర వహించిన అధికారులను, సిబ్బందిని హుస్నాబాద్ ఏసిపి సతీష్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అభినందించారన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరెల్లి అనిల్ అన్నారు. శుక్రవారం పైతర గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా ఇద్దరమ్మా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల మంజూరు కోసం తెలంగాణ ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తూ పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ముందుకెళ్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్వేత కుమారి, ఏఈఓ రోజా, పంచాయతీ కార్యదర్శి మహేష్, కానిస్టేబుల్ మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి భూమయ్య, యాదవ రెడ్డి,కుమ్మరి శివకుమార్, కార్తీక్ రాజ్, శేఖర్, అంతయ్య, పుట్టి శివ, కుమ్మరి ప్రవీణ్, దూదేకుల ఇబ్రహీం, షాదుల్లా, మరెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువారానిది



**శివ్వంపేట, జనవరి 24, (జనంసాక్షి):** మండల కేంద్రమైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిఫీఠం దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుందని బగలాముఖీ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ పేర్కొన్నారు. బగలాముఖీ అడ్మినిస్ట్రేటర్, గూడూరు గ్రామ వాస్తవ్యులు పెద్దగోని సూర్యం కుమార్ గౌడ్ ఉమారాణి దంపతుల కూతురు సృజని అమ్మవారి అనుగ్రహంతో అమెరికాలో ఉద్యోగం చేస్తూ, తన మదిలో వచ్చిన ఆలోచనతో శివ్వంపేటలో ఉన్న బగలాముఖీ శక్తిపీఠమునకు తనవంతు సహకారంగా ఏదైనా చేయాలని సంకల్పంతో తన స్వంత డబ్బు లక్ష రూపాయలు వ్యాచించి శక్తిపీఠం ప్రధాన గేటును ఏర్పాటు చేయగా శుక్రవారం అమ్మవారి ఉపాసకులు లక్ష్మీవెంకటేశ్వర శర్మ చేతులమీదుగా ఆ గెట్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ శక్తిపీఠం నిర్మాణానికి శీలన్యాసం మొదలు నేటి ప్రధాన గేటు నిర్మాణం వరకు ఎవరి నుంచి ఏది ఆశించకుండానే అనుకున్న ప్రతి సంకల్పం అమ్మవారి అనుగ్రహంతో పూర్తవడం సంతోషకరమన్నారు. అతి చిన్న వయసులో జిన్నారం పెద్దగోని సృజని అమ్మవారికి సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని, ఆమెకు ఆమె కుటుంబానికి అమ్మవారి అనుగ్రహం ప్రతి నిత్యం ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం పెద్దగోని సూర్యం కుమార్, ఉమారాణి దంపతులు, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, రాజీపేట కిషన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో శత శాతం ఉత్తీర్ణత లక్ష్యం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** ఇంటర్లో విద్యార్థులకు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోనీ కలెక్టర్ ఛాంబర్లో ఇంటర్మీడియట్ అధికారులతో టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇంటర్‌లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని, రానున్న కొద్ది రోజుల్లో పరీక్షలు మొదలవుతుండడంతో తల్లిదండ్రులు విద్యార్థులకు ఫోన్, టీవీ, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉంచాలని, పరీక్ష ప్రిపరేషన్కు సహకరించాలని తెలిపారు. ఇంటర్లో పాసైన విద్యార్థులు వెంటనే డిగ్రీలో చేరేలా ప్రణాళికలు చేయాలన్నారు. విద్యార్థులను గ్రూపులు వారిగా విభజించాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కు సహకరిస్తానన్నారు. వెనుకబడిన విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా విభజించి ముందుకు వెళ్లేలా అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి మాధవి, కళాశాలలో ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సేవలను మర్చిపోలేం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సేవలను తాము మర్చిపోమని పైతరం మాజీ సర్పంచ్ మురళి గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామంలో మిద్దె మల్లేశంకు సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం పైతర మాజీ సర్పంచ్ మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి ఆదం ఎల్లయ్య, బిఆర్ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డిలతో కలిసి అందజేశారు.మురళి గౌడ్ మాట్లాడుతూ పైతర గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎమ్మెల్యే అండగా ఉందని, ఎమ్మెల్యే సహకారంతో ఎంతోమందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లింగంపల్లి మల్లేశం, బోయిని ఆంజనేయులు, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనానికి వంట పాత్రలు పంపిణీ



**చిన్నశంకరంపేట, జనవరి 24, (జనంసాక్షి):** శంకరంపేట మండలంలోని 43ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండడానికి వంట పాత్రలు, అన్నం, కూరగాయల బగోనెలు, స్టీల్ బకెట్లు, ఇతర వంటవండే సామాగ్రిని మండల విద్యాధికారి పుష్ప వేణి, మడూర్, సూరారం దరిపల్లి, చందంపేట, మిర్జాపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేసారు.ఈ కొత్తగా వచ్చిన వంట పాత్రలు జాగ్రత్తగా, పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని మండలంలోని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# చిన్నారులకు ఆటలు పాటల పోటీలు



**చేర్యాల, జనవరి 24, (జనంసాక్షి):** రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే వేడుకల సందర్భంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని చేర్యాల 11వ అంగన్వాడీ కేంద్రంలో రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ సహకారంతో చేర్యాల సూపర్వైజర్ నాగమణి, రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ సిఆర్ పి స్వప్న, అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రీ స్కూల్ పిల్లల తల్లులకు పాటలు, ఆటలు, పేపర్ మీద పిల్లలు ఆర్ట్ వేయడం లాంటి అంశాల పై పిల్లలు తల్లుల ముందు చిన్నారులతో చేయించారు. అదేవిధంగా పిల్లలకు మ్యూజికల్ చైర్ రన్నింగ్ పోటీలు, ఆకుల మీద మునివేళ్లతో నడవడం, తల్లులకు మ్యూజికల్ చైర్ అంత్యాక్షరి, కబడ్డీ, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన తల్లులకు, పిల్లలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కవిత, తల్లులు వాసంతి, కళ, రేణుక, భార్గవి, సుమలత, కరుణ, రజిత, అనూష, శృతి, యశోద, రమ, స్పందన, హెల్పర్ రాజమణి పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసుల దాడి

**చేర్యాల, జనవరి 24, (జనంసాక్షి):** చేర్యాల చెరువు కట్ట పక్కన ఉన్న ఓరాజకీయ ప్రముఖ నాయకుని వ్యవసాయ క్షేత్రంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి దాడులు నిర్వహించారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 15,954, ఆరు మొబైల్ ఫోన్లు, 5 మోటార్ సైకిళ్ళు, మోటార్ ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల పోలీసులు మాట్లాడుతూ.. చేర్యాల పరిసర ప్రాంతాల్లో ఫామ్ హౌస్‌లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం ఆటతో పాటు ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 871266746, 8712667447లకు సమాచారం అందించాలని సూచించారు.